**12-10-2022** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ఆత్మిక సంపాదన పట్ల చాలా-చాలా ధ్యాస ఉంచాలి, తలపై వికర్మల భారము ఎంతగానో ఉంది, కావున సమయాన్ని వృథా చేయకూడదు"

ప్రశ్న:- ఏ పిల్లల ధ్యాస ఆత్మిక సంపాదనపై ఉంటుందో వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- 1) వారు ఎప్పుడూ పరచింతనతో కూడిన విషయాలలో తమ సమయాన్ని వృథా చేసుకోరు. శరీర నిర్వహణ చేస్తూ కూడా ఆత్మిక సంపాదనకు సమయం వెచ్చిస్తారు, ఉదయాన్నే లేచి చాలా-చాలా ప్రేమగా తండ్రిని స్మృతి చేస్తారు. స్మృతి ద్వారా ఆత్మ ఎగురుతూ ఉంటుంది. 2) వారు తండ్రి సమానముగా దయార్ద్ర హృదయులుగా అయి తమపై మరియు సర్వులపై దయ చూపిస్తారు, అందరికీ తండ్రి పరిచయమును ఇస్తారు.

గీతము:- తల్లివి నీవే, తండ్రివి నీవే... (తుమ్హీ హో మాతా, పితా తుమ్హీ హో...)

ఓం శాంతి. పిల్లలు పాటలో మాతా-పితల మహిమను విన్నారు. ఏ ఇంట్లోనైనా పిల్లలు ఉంటే, తల్లి-తండ్రి, తాతగారు ఉంటారు కదా! తాతగారి వారసత్వము తండ్రి ద్వారా లభిస్తుంది ఎందుకంటే తాతగారి ఆస్తి పెద్దల ఆస్తి అవుతుంది. అలాగే వీరు కూడా అందరికన్నా పెద్దవారు. ప్రపంచంలోని వారికి ఇది తెలియనే తెలియదు. పిల్లలకు తెలుసు. తల్లివి నీవే, తండ్రివి నీవే... అన్న ఈ పదాలు తాతగారి కోసము. కావున వారి పరిచయాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. సమ్ముఖములోనైనా, చిత్రాల ద్వారానైనా, ప్రొజెక్టర్ ద్వారానైనా తాతగారి పరిచయాన్ని ఇవ్వడం చాలా అవసరము. దైహిక తాతగారు సాకారమైనవారు. ఇప్పుడు మీ బుద్ధిలోకి మొట్టమొదట ఎవరొచ్చారు? తాతగారు. ప్రొజెక్టర్ ద్వారా అర్థం చేయించినా సరే, చిత్రాలను నంబరువారుగానే చూపించాలి. మొట్టమొదట పరమపిత పరమాత్మ గురించి అర్థం చేయించాలి. పరమపిత పరమాత్మతో మీ సంబంధం ఏమిటి? ఆ తర్వాత ప్రజాపిత బ్రహ్మతో సంబంధం ఏమిటి? కావున మొట్టమొదట శివుని చిత్రాన్ని చూపించాలి, ఆ తర్వాత ప్రదర్శనిలో ఏదైతే అర్థం చేయిస్తారో లేక మ్యాగజైన్లు కూడా ఏవైతే తయారుచేస్తారో, వాటిలో రాసి ఉన్నది చూపించాలి. కావున మొట్టమొదట వారి పరిచయాన్ని ఇవ్వాలి. గీతలో భగవానువాచ అని రాయబడి ఉంది. కావున మొట్టమొదట భగవంతుని పరిచయాన్ని ఇవ్వాలి. మీ అందరి బుద్ధి పైకి వెళ్ళింది. అందరికన్నా ఉన్నతమైనవారు పరమపిత పరమాత్మ నిరాకార శివబాబా. ఆ తర్వాత బ్రహ్మ, విష్ణు, శంకరులు, ఆ తర్వాత ఇక్కడికి వచ్చినట్లయితే ఇంట్లో మాత, పిత మరియు తాతగారు కూర్చుని ఉంటారు. వారు హద్దులోని వారు, వీరు అనంతమైనవారు. చిత్రాల సహితంగా వివరణ అంతా రాయబడి ఉండాలి. తేడాను కూడా తెలియజేయాలి - అనేకమంది మనుష్యులు హఠయోగాన్ని నేర్పిస్తూ వచ్చారు మరియు ఒక్క పరమాత్మయే రాజయోగాన్ని నేర్పిస్తారు, దీని ద్వారా ముక్తి-జీవన్ముక్తులు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక్క నిరాకార పరమపిత పరమాత్మ శివుని యొక్క భగవానువాచకు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ఏ విధంగానైతే లౌకిక తల్లిదండ్రులు, తాతగారు పిల్లలకు బుద్ధిలో గుర్తుకొస్తారో, అదే విధంగా మీ బుద్ధిలో కూడా ఉంది. కేవలం ఇక్కడ వీరు పారలౌకికము, వారు లౌకికము. వీరు శివబాబా అని మీకు నిశ్చయముంది. వారు మన తండ్రి కావున వారిని స్మృతి చేయాలి, కానీ పిల్లలు మర్చిపోతారు. చాలా సమయాన్ని వృథా చేస్తారు. సమయాన్ని వృథా చేయకూడదు ఎందుకంటే వికర్మల భారం తలపై చాలా ఉంది. ఆత్మలో మాలిన్యం చేరుకుంది. కావున పరమాత్మ ఎవరు అని రాయాలి. పరమాత్మ చిత్రంపై మరియు శ్రీకృష్ణుని చిత్రంపై పదే-పదే అర్థం చేయించాలి. స్వర్గం మరియు నరకానికి సంబంధించిన సృష్టి చక్రం యొక్క చిత్రాలు చాలా బాగా ప్రసిద్ధమైనవి. నరకము యొక్క చిత్రంపై - ఇది రావణ రాజ్యము, భ్రష్టాచారీ ప్రపంచము అని రాయాలి, స్వర్గము యొక్క చిత్రంపై - ఇది శ్రేష్ఠాచారీ ప్రపంచము అని రాయండి, అలా స్వర్గము ఇంత సమయము, నరకము ఇంత సమయము అని రాయాలి. ఎక్కే కళ, దిగే కళ యొక్క చిత్రం కూడా ఉంది. ఎందుకంటే దిగే కళకు 5 వేల సంవత్సరాలు మరియు ఎక్కే కళకు ఒక్క క్షణము పడుతుంది, అంటే ఇది జంప్ చేసినట్లు. ఇది అర్థం చేయించాల్సిన ముఖ్యమైన విషయము, ఆ తర్వాతది విరాట రూపము, అందులో బ్రాహ్మణులు పిలక వంటివారు, ఈశ్వరీయ సంప్రదాయమువారు. బ్రహ్మ ముఖము ద్వారా రచించబడిన మీ బ్రాహ్మణ కులము ప్రసిద్ధమైనది, సర్వోత్తమమైనది. కావున అందరికీ అర్థం చేయించడానికి ఈ చిత్రం చాలా అవసరము. వెరైటీ ధర్మాల వృక్షం ఉంది, అది కూడా బాగుంది. పిల్లలు స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి. కావున చక్రం ఎలా తిరుగుతుంది, బ్రహ్మ, సరస్వతులది హీరో-హీరోయిన్ పాత్ర ఎలా అవుతుంది అన్న జ్ఞానము కూడా ఇవ్వాలి. కావున సృష్టి చక్రము చిత్రము కూడా పెద్దదిగా

ఉండాలి. ఎక్కువలో ఎక్కువ గంట-గంటన్నర ప్రొజెక్టర్ చూపించాలి ఎందుకంటే మనుష్యులు ఈ విషయాలలో అలసిపోతారు. ఇది కథ ఏమీ కాదు - ఇది జ్ఞానం యొక్క విషయము. మొదట ఏదైనా రాసిన తర్వాత లోపలికి ప్రవేశం కల్పించాలి. కావున చూపించడానికి టికెట్ పెట్టాలి. డబ్బుకు సంబంధించిన టికెట్ కాదు, కానీ ఎంట్రీ పాస్ ఉండాలి, పెద్ద-పెద్ద వ్యక్తులకు నిమంత్రణ ఇచ్చి పిలవాలి ఎందుకంటే పెద్ద-పెద్ద వ్యక్తులతో అభిప్రాయాలను రాయించాలి. గుంపులు గుంపులుగా వస్తే ఎలా రాయిస్తారు మరియు ఎలా చూపిస్తారు ఎందుకంటే ఇక్కడ అర్థం చేయించాలి, అందుకే మొట్టమొదట పెద్ద వ్యక్తులను పిలిపించి రాయించాలి, ఆ తర్వాత జనరల్ గా అందరికి ప్రవేశం కల్పించాలి. ప్రదర్శనీలో మరియు ప్రొజెక్టరు షో లో కూడా అలాగే చేయాలి, మ్యాగజైన్లలోనూ ఈ మంచి-మంచి చిత్రాలను తయారుచేసి వాటితోపాటు వివరణ కూడా రాయండి, ఆ తర్వాత వాటిని ఎవరికైనా కానుకగా ఇవ్వాలి. హఠయోగము మరియు రాజయోగము యొక్క తేడాను కూడా మంచి రీతిలో రాయాలి. హఠయోగము కూడా ఒక రకమైన హింసే ఎందుకంటే శరీరానికి కష్టము ఇస్తారు, శ్రమ కలిగిస్తారు. మీది అహింసక యోగము, ఇది అతి సహజమైనది. నడుస్తూ-తిరుగుతూ తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి. హింసాయుతమైన దానిని మరియు అహింసాయుతమైన దానిని కూడా నిరూపించాలి. చాలా మంది శారీరక ఆరోగ్యము కోసము క్రియలు చేస్తూ ఉంటారు. వారేమీ పరమాత్మను కలుసుకోరు, హఠయోగాన్ని కూడా యోగము అని అనేస్తారు. యోగాశ్రమాలు ఉన్నాయి కదా. ఇది సహజ రాజయోగము. ఈశ్వరుని ద్వారా నేర్పించబడిన యోగము. కావున దీనిని చాలా మంచి రీతిలో అర్థం చేయించాలి. ఎవరి బుద్ధియోగమైతే రోజంతా పరచింతనకు సంబంధించిన విషయాలలో ఉంటుందో, వారేమి అర్థం చేయించగలరు. ఎవరి బుద్ధిలో సేవ చేయాలని ఉంటుందో, వారు చేస్తారు. 8 గంటలు ఆ వ్యాపారం చేసిన తర్వాత, మళ్ళీ ఈ సంపాదన చేసుకోవాలి. అది దైహిక సంపాదన, ఇది ఆత్మిక సంపాదన. కావున ఈ సంపాదనపై చాలా ధ్యాస ఉంచాలి. యోగములో చాలా ప్రాక్టీస్ చేయాలి. ఉదయమే లేచి తండ్రిని చాలా ప్రేమగా స్మృతి చేయాలి. ఎవరినైతే తండ్రి ఒకటి, రెండు నంబరులో పెడతారో, వారు కూడా స్మృతి చేయరు. భాషణ చాలా బాగా చేస్తారు కానీ స్మృతిలో ఉండరు. ఆత్మ స్మృతి ద్వారానే ఎగురుతుంది, జ్ఞానం ద్వారా ఏమైనా ఎగురుతుందా. ధ్యానములోకి కూడా స్మృతి ద్వారానే వెళ్తారు. ఇందులో జ్ఞానానికి సంబంధించిన విషయమేమీ లేదు. ధ్యానము అనేది పైసా అంత విలువ చేసేది మాత్రమే. చాలా మందికి వెంటనే శ్రీకృష్ణుని సాక్షాత్కారం జరుగుతుంది. చాలా మంది కుమార్తెలు - బాబా, మేము మిమ్మల్ని గుర్తించాము అని రాస్తారు. వారు ధ్యానములో బ్రహ్మను కూడా చూస్తారు మరియు వారికి ప్రేరణ కూడా లభిస్తుంది. అప్పుడిక వారికి నిశ్చయం ఏర్పడుతుంది. ఎవరైతే బాబాను ఎప్పుడూ చూడనే చూడలేదో, వారు కూడా ఏమని రాస్తారంటే - మేము బాబాను చాలా స్మృతి చేస్తాము, మేము మీ నుండి వారసత్వాన్ని తీసుకునే తీరుతాము, మేము మిమ్మల్ని స్మృతి చేస్తున్నామని మీకైతే తెలుసు. మీరు... అని అన్నప్పుడు శివబాబానే గుర్తుకొస్తారు. కావున బంధనంలో ఉన్న కుమార్తెలు చాలా స్మృతి చేస్తారు, సమ్ముఖంగా ఉన్నవారు కూడా అంత స్మృతి చేయరు. ఒక విషయము స్మృతికి సంబంధించినది. మరొకటి, రామరాజ్యం రావాలి అని గాంధీజీ అనేవారు. ఇప్పుడు ఇది రావణ రాజ్యము. దీనిపై మీరు అర్థం చేయించవచ్చు. ఎక్కే కళ అనేది పరమాత్మనే కల్పించగలరు. మిగిలినవారంతా ఒకరినొకరు పడేస్తూనే ఉంటారు. దేవతలు కూడా పడిపోతూ వస్తారు. సుఖములోనే ఉన్నారు కానీ కళలైతే తగ్గుతూ ఉంటాయి కదా. పేనువలె పడిపోతూ ఉంటారు ఎందుకంటే డ్రామా కూడా పేను వలె నడుస్తూనే ఉంటుంది. కావున ఎక్కే కళ ఒక్కరి ద్వారానే జరుగుతుంది. అర్థం చేయించడానికి ప్రొజెక్టర్ చాలా బాగుంటుంది. సెంటర్లు కూడా చాలా వృద్ధి చెందుతూ ఉంటాయి. కావున ప్రతి భాషలోనూ స్లైడ్లు తయారుచేస్తూ వెళ్ళండి అని బాబా అంటారు. కానీ అలా పనిచేసేవారు ఎవరూ లేరు. బాబా యుక్తులనైతే తెలియజేస్తారు. కానీ పనిచేసేవారు కావాలి, అప్పుడే సేవ బాగా పెరగగలదు.

పిల్లలు తమ సోదరీ-సోదరులపై చాలా దయ చూపించాలి. బాబా దయార్ధ్ర హృదయుడు కదా. నేను రావడం కూడా భారత్ లోనే జరుగుతుంది, వేరే చోట నేను రావడం జరగదు. శివజయంతిని కూడా భారత్ లో జరుపుకుంటారు. కానీ దాని గురించి తెలియదు. క్రైస్తు యొక్క జయంతిని జరుపుకుంటున్నారంటే, వారికి అతని కర్తవ్యం గురించి తెలుసు. కానీ శివుని కర్తవ్యం గురించి తెలియదు. వారే పతిత-పావనుడు. భారత్ అత్యంత పెద్ద తీర్థ స్థానము. గీతలో శ్రీకృష్ణుని పేరు వేయడం వలన ఇంత పెద్ద తీర్థమైన భారత్ యొక్క మహిమ మాయమైపోయింది. చూడండి, మహ్మద్ గజనవీ మందిరాన్ని దోచుకున్నాడు, ఒకవేళ అతనికి - ఇది మన బాబా మందిరము అని తెలిస్తే, వారు దోచుకునేవారా. ఎవరైతే స్వర్గాన్ని స్థాపించారో, ఆ అల్లా మందిరాన్ని ఎవరు దోచుకుంటారు. ఒకవేళ శివబాబా గురించి తెలిసి ఉంటే ఎప్పుడూ మందిరంపై చేయి కూడా వేసేవారు కాదు. అయితే, వారు శివునికి తల వంచి నమస్కరిస్తారు కానీ వారి గురించి తెలిసి ఉంటే, ఎప్పుడూ దోచుకునేవారు కాదు. కేవలం గీతలో శ్రీకృష్ణుని పేరు వేయడంతో ఇదంతా జరిగింది. గీత ఖండితమవ్వడంతో ఎలాంటి పరిస్థితి ఏర్పడిందో చూడండి. ఒకవేళ గతి, సద్గతిదాత వారే అని శివుని పేరు ఉండి ఉంటే,

వారొక్కరి మహిమనే ఉంటుంది. ఒకవేళ వారు రాకపోతే పావనంగా ఎలా అవుతారు? భారత్ ను స్వర్గంగా ఎలా తయారుచేయగలరు. ఇది గుప్తమైన విషయం కదా. మనం దుర్గతిలో ఉండేవారమని మీకు తెలుసు. ఇప్పుడు ఇక్కడ కూర్చుని ఉన్నాము కానీ వాస్తవానికి వెళ్తున్నాము. మేము మా కోసము రాజ్యాన్ని స్థాపన చేస్తున్నాము కావున ఇతరులకు కూడా మార్గాన్ని చూపించి ప్రజలను తయారుచేయాలి అని పిల్లలకు చాలా సంతోషము ఉండాలి. చాలా కృషి చేయాలి. వాస్తవానికి ఇది చాలా సహజము. కేవలం తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి. స్వర్గాన్ని స్మృతి చేయండి, ఇది నరకము. 'హమ్ సో' యొక్క అర్థాన్ని కూడా బాబా అర్థం చేయించారు, మనమే దేవతలము, మనమే క్షత్రియులము... ఇంకెవ్వరూ ఈ విషయాలన్నింటినీ అర్థం చేసుకోరు. కావున విరాట రూపంలో మనమే దేవతలుగా... అవుతామని అర్థం చేయించాలి. ఇప్పుడు మనం స్వర్గములోకి వెళ్ళబోతున్నాము. ఇంకెంత సమయం పడుతుంది అని చాలా మంది అడుగుతారు. బాబా అంటారు - మీరు స్వర్గంలోకి వెళ్ళేందుకు ప్రస్తుతం ఎక్కడ తయారయ్యారు. డ్రామా అయితే తయారుచేయబడి ఉంది. ఎంతెంతగా స్థాపన అవుతూ ఉందో, అంతగా వినాశ జ్వాల కూడా నెమ్మది-నెమ్మదిగా పెరుగుతూ ఉంది. ధర్మాలలో గొడవలు ప్రారంభమవుతూ ఉన్నాయి. ఇంతకుముందు పార్టిషన్లు ఏమైనా ఉండేవా. మొదట ఒక్క దేవతా ధర్మము ఉండేదని మీకు తెలుసు. పాట ఉంది కదా - మీరు లభించడంతో మేము యోగబలము ద్వారా స్వర్గ రాజ్యాన్ని తీసుకుంటున్నాము అని. బాహుబలముతో ఎవరూ తీసుకోలేరు. వారి వద్ద బాహుబలము ఉంది. రష్యా, అమెరికా పరస్పరంలో కలిసినట్లయితే మొత్తం రాజ్యాన్ని తీసుకోగలరు. కానీ అలా జరగదు. ఎప్పుడైతే దేవతల రాజ్యం ఉంటుందో, అక్కడ క్రిస్టియన్లు, బౌద్ధులు ఎవరూ ఉండరు. ఇప్పుడు దేవతా ధర్మం స్థాపనవుతుంది. భారత్ అవినాశీ ఖండము. తండ్రి కూడా ఇక్కడికే వచ్చారు కదా. యోగబలంతో రాజ్యం లభిస్తుందని డ్రామాలో ఈ విధంగానే ఉంది. భారత్ యొక్క ప్రాచీన యోగము ప్రసిద్ధమైనది, కానీ యోగము ఎవరు నేర్పించారు మరియు ఎలా నేర్పించారు అన్నది తెలియదు. శ్రీకృష్ణుడు యోగము నేర్పించలేదు. పరమపిత పరమాత్మయే యోగము నేర్పిస్తున్నారు. ఇది ఎంత గమ్మత్తు అయిన విషయమంటే బుద్ధి నుండి జారిపోతూ ఉంటుంది. చాలామంది తెలుసుకున్న తర్వాత కూడా వదిలేస్తారు. అందుకే తండ్రి అంటారు - తెలివైనవారిని చూడాలంటే ఇక్కడే చూడండి... తెలివైనవారు వారసత్వాన్ని తీసుకుంటారు. తెలివితక్కువవారు వదిలేస్తారు. స్వర్గ వారసత్వాన్ని పోగొట్టుకుంటారు. మహా మూర్ఖులను, మహా తెలివైనవారిని చూడాలంటే ఇక్కడే చూడండి. వారు కూడా స్వర్గములోకి వెళ్తారు కానీ ప్రజల్లోకి వెళ్తారు. సూర్యవంశీ, చంద్రవంశీ ప్రజలు ఎలా తయారవుతారో మీకు తెలుసు. తండ్రి ఒడి ఇక్కడ లభిస్తుంది. మూలవతనంలో ఒడి యొక్క విషయం లేదు. పిల్లలు జన్మించినప్పుడు వారిని గురువు ఒడిలో పెడతారు. గురువు ఒడిలోకి వెళ్ళకపోతే దుర్గతిని పొందుతారు అని భావిస్తారు. చిన్న-చిన్న పిల్లలను కూడా గురువుల ఆశ్రయంలోకి తీసుకువెళ్తారు. గురువు లేకుండా గతి ఉండదు అని గురువులే చెప్తారు. శరీరము ఎప్పుడు పోతుందో తెలియదు అని అంటారు. అక్కడ జన్మ తీసుకుని మళ్ళీ గురువు వద్దకు వెళ్తారు. ఇక్కడ ముగ్గురూ కంబైండుగా ఉన్నారు. అదే తండ్రి, టీచర్ మరియు గురువు యొక్క ఒడి అని ఏ శాస్త్రాల్లోనూ రాసి లేదు. శివబాబాకు తండ్రి ఉన్నారా? అని తండ్రి అడిగారు. అవును ఉన్నారు అని అంటారు. అచ్ఛా, మరి శివబాబాకు టీచర్, గురువు ఉన్నారా? లేరు. కేవలం తల్లిదండ్రులు మాత్రమే లభిస్తారు. ఇది గుహ్యమైన లెక్క. తండ్రి పిల్లలపై, పిల్లలు తండ్రిపై బలిహారమవుతారు. లౌకికంలో పిల్లలు తండ్రిపై బలిహారమవ్వరు, అక్కడ కేవలం తండ్రే బలిహారమవుతారు. కావున తప్పకుండా పరమాత్మయే తండ్రి, టీచర్ మరియు సద్గురువు, వారి నుండే వారసత్వం లభిస్తుంది అన్నది అర్థం చేసుకోవలసిన విషయము. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు మాత పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి. బ్రాహ్మణులైన మనం పిలక వంటివారము, ఈశ్వరీయ సాంప్రదాయము వారము, ఈ నషాలో ఉండాలి.

2. మీ సమయమును తండ్రి స్మృతిలో సఫలం చేసుకోవాలి. ఆత్మిక సేవలో బిజీగా ఉండాలి. తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవ్వాలి.

వరదానము:- ఏకరస స్థితి యొక్క ఆసనంపై మనసు-బుద్ధిని కూర్చోబెట్టే సత్యమైన తపస్వీ భవ

తపస్వీలు సదా ఆసనధారులుగా ఉంటారు. వారు ఏదో ఒక ఆసనంపై కూర్చుని తపస్య చేస్తారు. తపస్వీ పిల్లలైన మీ ఆసనము - ఏకరస స్థితి, ఫరిశ్తా స్థితి. ఈ శ్రేష్ఠ స్థితుల యొక్క ఆసనాలపై కూర్చుని తపస్య చేయండి. ఎలాగైతే స్థూల ఆసనంపై శరీరం కూర్చుంటుందో, అలా శ్రేష్ఠ స్థితి యొక్క ఆసనంపై మనసు-బుద్ధిని కూర్చోబెట్టండి మరియు ఎంత సమయం కావాలంటే అంత, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆసనంపై కూర్చోండి. ఈ సమయంలో శ్రేష్ఠ స్థితి యొక్క ఆసనంపై కూర్చునేవారికి భవిష్యత్తులో రాజ్య సింహాసనం ప్రాప్తిస్తుంది.

**స్లోగన్:-** ఇతరుల ఆలోచనలను మీ ఆలోచనలతో కలిపి అందరికీ గౌరవాన్ని ఇవ్వడమే గౌరవనీయులుగా అయ్యే సాధనము.